ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ల పెంపు

● నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్


మాకవరపాలెంలో పింఛను నగదును అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్, తదితరులు

మాకవరపాలెం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ల సొమ్ము పెంచారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రూ.3 వేల పింఛన్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గత టీడీపీ హయాంలో ఐదేళ్లకుగాను పింఛనుదారుడికి రూ.63 వేలు ఇవ్వగా, తమ ప్రభుత్వం ఇప్పటివరకు రూ.1.46 లక్షలు అందించిందన్నారు. పింఛన్ల విషయంలో ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, జెడ్పీటీసీ పెట్ల సత్యవేణి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ తుల్లు రాజారావు, జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, తూర్పుకాపు సంఘం మండలాధ్యక్షుడు హరిబాబు, సచివాలయ మండల కన్వీనర్ చిటికెల రమణ, ఇన్‌చార్జి ఎంపీడీవో సీతామహాలక్ష్మి, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, నాయకులు భద్రాచలం, బాలకృష్ణ, త్రినాథ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే పథకాలు కొనసాగింపు

నర్సీపట్నం: సామాజిక పింఛన్లను రూ.3 వేలుకు పెంచడంతో అవ్వాతాతల కళ్లలో ఆనందం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మున్సిపాలిటీలోని సచివాలయం-1లో శనివారం నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మూడు వేల రూపాయల పింఛన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. 2014లో 600 హామీలు ఇచ్చిన చంద్రబాబు ప్రజలను మోసం చేశారన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మవద్దన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వెంట మనంతా నడవాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగింపు జగన్‌తోనే సాధ్యమన్నారు. మున్సిపాలిటీలో 28 వార్డులకు కొత్తగా 126 మందికి పింఛన్లు మంజూరు చేశామన్నారు. మున్సిపాలిటీలో 7,321 మంది పింఛన్‌దారులకు రూ.2.20 కోట్ల లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, సచివాలయాల మున్సిపాలిటీ కన్వీనర్ తమరాన శ్రీను, కమిషనర్ పూడి రవిబాబు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


చీడికాడలో నూతన పింఛన్ అందిస్తున్న ఎంపీపీ జయమ్మ, నేతలు

చీడికాడ: టీడీపీ హయాంలో కొత్తగా పింఛన్ మంజూరు చేయాలంటే, పింఛన్‌దారుడి మృతి చెందితే గాని మరొకరికి అవకాశం ఉండేది కాదని ఎంపీపీ కురచా జయమ్మ విమర్శించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయం వద్ద వైఎస్సార్ పింఛన్ కానుక కార్యక్రమం నిర్వహించారు. మండలానికి నూతనంగా మంజూరైన 200 పింఛన్లు లబ్ధిదారులకు ఆమె పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ 2019లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఏటా రూ.250 పెంచుకుంటూ ఇప్పుడు రూ.3 వేల పింఛన్ అందిస్తున్నారన్నారు. గత టీడీపీ పాలనలో 2019కి ముందు మండలంలో సామాజిక పింఛన్లు 6,605 ఉండగా, నెలకు కోటి 62 లక్షల 18 వేల రూపాయలు పంపిణీ చేయగా, నేడు 8,991 పింఛన్లకుగాను 2 కోట్ల 60 లక్షల 41 వేల 500 రూపాయలు అందిస్తున్నామన్నారు. గతంలో పింఛన్ మంజూరుకు నాయకులు, జన్మభూమి కమిటీల సిఫార్సులు కావల్సి ఉండగా, నేడు అర్హతే ప్రామాణికంగా ఇంటి వద్దకే పింఛన్ అందిస్తున్నారన్నారు. ఎంపీడీవో జయప్రకాష్, జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, యూత్ అధ్యక్షుడు స్వామినాయుడు, పార్టీ నేతలు షేక్ సూర్యానారాయణ, కసిరెడ్డి సూర్యనారాయణ, మోసూరి సన్నిబాబు, నందారపు రమణబాబు, గెంజి బాలాజీ, కస్నూరి చెల్లంనాయుడు, కురచా నారాయణమూర్తి, సలాది గంగోషు, గంటా మత్స్యరాజు, బలిజి దేముళ్లు, జేవీ రమణ, పరువాడ మహేష్ పాల్గొన్నారు.


లబ్ధిదారులకు పెన్షన్ నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్


గొలుగొండ: నాగాపురంలో దివ్యాంగ విద్యార్థికి కొత్త పింఛన్ అందిస్తున్న సర్పంచ్ రఘురాం

గొలుగొండ: మండలంలో జోగుంపేట, గొలుగొండ, నాగాపురం, ఏఎల్‌పురం, పాత కృష్ణదేవిపేట తదితర గ్రామాల్లో పెంచిన పింఛన్లతోపాటు కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా నర్సీపట్నం ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, సర్పంచ్‌లు రఘురాం, లోచల సుజాత మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం పనిచేస్తున్నారన్నారు. ఇటువంటి సీఎంను మరలా గెలిపించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడం జరిగిందని తెలిపారు.

మట్టవానిపాలెంలో సమస్యలు పరిష్కరిస్తాం

విప్ కరణం ధర్మశ్రీ


సమస్యలు అడిగి తెలుసుకుంటున్న విప్ ధర్మశ్రీ

రావికమతం: మట్టవానిపాలెంలో సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. ఇక్కడ ముఖ్య నాయకులతో శనివారం ఇష్టాగోష్టి నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రీసర్వే పూర్తయినప్పటికీ పాసుపుస్తకాలు అందలేదని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కుళాయిలు, ప్రధాన కూడలిలో చేతిబోరు ఏర్పాటు చేయాలని సర్పంచ్ శంకర్‌తో పాటు యువకులు ధర్మశ్రీ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఆయన స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ఆయా పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. సత్వరం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. చేతిబోరు ఏర్పాటుకు నిధులిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల రాజు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మినాయుడు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గంటా ఈశ్వరరావు పాల్గొన్నారు.

దళిత సేన పరిరక్షణ కార్యాలయం ప్రారంభం

నర్సీపట్నం: పెదబొడ్డేపల్లి బ్యాంక్ కాలనీలో దళిత సేన పరిరక్షణ కార్యాలయాన్ని ఆర్డీవో హెచ్.వి.జయరాం శనివారం ప్రారంభించారు. అణగారిన వర్గాల ప్రయోజనాల కోసం నిరంతరం పని చేయాలన్నారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జి. ఆదిలక్ష్మి, ఎంఈవో తలుపులు, విజిలెన్స్ మానిటరింగ్ కమి టీ సభ్యుడు ఎం.అప్పలరాజు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.కొండలరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రోలుగుంటలో ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు


రోగుల నుంచి రక్త పూతలు సేకరిస్తున్న వైద్య బృందం

రోలుగుంట: స్థానిక పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు చేశారు. వైద్యాధికారి ధనలక్ష్మి ఆదేశాల మేరకు ఎంపీహెచ్‌ఈవో కృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ షాజహాన్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్ బృందంగా ఏర్పడి శనివారం ఇక్కడ గ్రామ వీధుల్లోనూ ఇంటింటా తిరిగారు. 320 మంది నుంచి రక్త పూతలు సేకరించారు. ఈ సందర్భంగా ఎంపీహెచ్‌ఈవో మాట్లాడుతూ తమ శాఖ ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు వైద్యాధికారి ఆదేశాలతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. పరీక్షల తర్వాత వచ్చిన రిపోర్టుల ఆధారంగా అవసరమైన వైద్యం అందిస్తామని వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది సత్యవతి, అప్పారావు, కన్నబాబు, సత్తిబాబు, సాయి పాల్గొన్నారు.

రైతు మహాసభలకు తరలిరావాలి


మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసుబాబు

కె.కోటపాడు: రాజమహేంద్రవరంలో ఈ నెల 8, 9, 10 తేదీల్లో తలపెట్టిన ఏపీ రైతు సంఘం మహాసభలకు పెద్ద ఎత్తున రైతులు తరలిరావాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు కాసుబాబు కోరారు. కె.కోటపాడులో శనివారం ఆయన మాట్లాడారు. ఈ సమావేశాల్లో కౌలు రైతులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలని, వ్యవసాయానికి పెట్టుబడి ఖర్చులు పెరిగాయని, ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని తీర్మానిస్తామన్నారు. స్వామినాథన్ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. సీపీఐ మండల కార్యదర్శి గొర్లె దేముడుబాబు, రెడ్డి అప్పలనాయుడు పాల్గొన్నారు.

ముగిసిన లక్ష్మీనృసింహ స్వామి దీక్షలు


లక్ష్మీనృసింహ స్వామికి పూజలు చేస్తున్న భక్తురాలు

మాడుగుల రూరల్: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా కె.జె.పురంలోని పాలగెడ్డ చెంతన లక్ష్మీనృసింహ స్వామి ఆలయం వద్ద స్వామివారి దీక్షలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, చేశారు. నృసింహస్వామి భక్తులు భజన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద గ్రామస్తులు, దాతలు సహకారంతో అన్నసమారాధన ఏర్పాటు చేశారు. గ్రామస్తులతోపాటు చుట్టు పక్కల గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీపై అవగాహన



మాట్లాడుతున్న లింకు వర్కర్ స్కీం కౌన్సిలర్ గణేష్

రోలుగుంట: చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం సౌజన్యంతో శనివారం నిండుగొండ గ్రామ సచివాలయం ఆవరణలో హెచ్‌ఐవీ, ఎయిడ్స్ (ప్రివెన్షన్ అండ్ కంట్రోల్) చట్టం -2017పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కీం కౌన్సిలర్ మలసాల గణేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ హెచ్‌ఐవీ స్థితిని తెలుసుకోవాలన్నారు. వారిపై వివక్ష చూపకుండా సహాయ సహకారాలందించాలన్నారు. ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ చట్టం 2017 పై అవగాహన కల్పించారు. ఐసీటీసీ, ఏఆర్టీఎస్టీఐ సెంటర్స్ సేవల గురించి జోనల్ సూపర్‌వైజర్ చంద్రశేఖర్ వివరించారు. పంచాయతీ కార్యదర్శి చిరంజీవి, సీహెచ్‌వో లోవలక్ష్మి, ఏఎన్ఎం వరలక్ష్మి పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడమే ధ్యేయం


చమ్మచింతలో గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ శ్రీనాగగోపి

నాతవరం: పేదలను అన్ని విధాలుగా ఆదుకోవడమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి అన్నారు. శనివారం చమ్మచింత పంచాయతీలో 45 మందికి గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రతిపక్షాలు లేనిపోని అబద్దాలు చెప్పి మోసం చేసేందుకు కుట్ర పన్నుతున్నాయన్నారు. అలాంటి మాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. ఇప్పుడు అందే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు యథావిధిగా కొనసాగాలంటే మరలా సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని, స్థానికంగా ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్‌ను గెలిపించుకోవాలని కోరారు. గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధి, సంక్షేమం నాలుగున్నరేళ్లలోనే చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారన్నారు. టీడీపీ హయాంలో 600 హామీలిచ్చి ప్రజలను అన్ని విధాలుగా మోసం చేశారనానరు. మన ప్రభుత్వంలో నాడు - నేడు నిధులతో గ్రామాలన్నీ సర్వాంగసుందరంగా తయారు చేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెలకాడ కొండబాబు, ఉప సర్పంచ్ అప్పన దివాణం, నాతవరం పీఏసీఎస్ డైరెక్టరు అప్పన సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి, వలంటీర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడిగా బాలిబోయిన

మాడుగుల రూరల్: కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడిగా బాలిబోయిన అప్పారావు యాదవ్ నియమితులయ్యారు. పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తనను నియమించారని, డీసీసీ అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాసరావు ధ్రువీకరించారని ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

యలమంచిలి : అక్రమంగా మద్యం తరలిస్తున్న ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు పట్టణ ఎస్ఐ కె.సావిత్రి నాయుడు శనివారం తెలిపారు. మున్సిపాలిటీ పరిధి కొక్కిరాపల్లికి చెందిన ఎ.నాగరాజు మద్యం సీసాలు అక్రమంగా తరలిస్తుండగా యలమంచిలి ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ వద్ద పట్టుకుని వాటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

రాముని అక్షింతలతో ఘనంగా శోభాయాత్ర

ప్రతి ఇంటికి అక్షింతల పంపిణీ


రాముల వారి అక్షింతలను ఊరేగిస్తున్న మహిళలు

చీడికాడ: అయోధ్య రాముని అక్షింతలతో అర్జునగిరిలో శనివారం ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. తెల్లవారు జామున నగర సంకీర్తన నిర్వహించిన మహిళలు గ్రామంలోని అన్ని విధుల్లో భక్తి శ్రద్ధలతో ఊరేగించారు. భజన బృందంతోపాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి అక్షింతలను ప్రతి గడపకు అందించారు.

అయోధ్య రాముడి అక్షింతలతో శోభాయాత్ర నేడు

దేవరాపల్లి: ఎం. అలమండలో అయోధ్య రాముడి అక్షింతలతో శోభాయాత్రను ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు స్థానిక మాజీ సర్పంచ్ పోతల లక్ష్మీ తెలిపారు. స్థానిక రామాలయం వద్ద ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామ పురవీధుల్లో ఊరేగింపు చేస్తామన్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ శోభాయాత్రలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొంటారని మాజీ సర్పంచ్ పోతల లక్ష్మీ స్పష్టం చేశారు.

గ్రామాల్లో శరవేగంగా అభివృద్ధి

మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి


సూదివలసలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి

కె.కోటపాడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి తెలిపారు. మండలంలో సూదివలస, పాతవలస గ్రామాల్లో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు పీఎం కిసాన్ పథకం ద్వారా పెట్టుబడి సాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పలు సంక్షేమ పథకాల అమలు చేస్తూ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, వెలుగు ఏపీఎం వెంకటలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అల్లు శ్వేత, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఆదిరెడ్డి సన్యాసినాయుడు, జామి శ్రావణ్, ఎంపీటీసీ వర్రి రామునాయుడు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నాతవరం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో హనుమంతరావు అన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా మండలంలో గన్నవరం, వై.బి.పట్నం పంచాయతీల్లో శనివారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని, లబ్ధిదారులంతా సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ప్రధానంగా పేదల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం చేయిస్తున్నామన్నారు. చాలా మందికి ప్రభుత్వ పథకాలపై సరైన అవగాహన లేకపోవడంతో గ్రామసభల ద్వారా చైతన్యం తీసుకువస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బొడ్డు సత్యనారాయణ, గొర్లె సత్యవేణి, గన్నవరం పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొర్లె వరహాలబాబు, గునుపూడి వైద్యాధికారి చంద్రశేఖర్, ఉపాధి హామీ పథకం ఏపీవో చిన్నారావు, పంచాయతీ విస్తరణాధికారి మూర్తి, పంచాయతీ కార్యదర్శి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో హనుమంతరావు

వసతి గృహానికి సీలింగ్ ఫ్యాన్ల వితరణ


సిబ్బందికి సీలింగ్ ఫ్యాన్లు అందిస్తున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

కె.కోటపాడు: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేలా సీఎం జగన్ చర్యలు చేపట్టినట్లు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. స్థానిక ఎస్సీ కళాశాల బాలికల వసతిగృహాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఇక్కడ రెండు గదుల్లో సీలింగ్ ఫ్యాన్లు లేకపోవడంతో ఆయన సొంత నగదుతో వాటిని కొనుగోలు చేసి సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాబోయే ఇంటర్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, వసతిగృహానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, జేసీఎస్ మండల కన్వీనర్ ఏటుకూరి రాజేష్, మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి రాముునాయుడు పాల్గొన్నారు.

సభ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరించాలి

అధికారులకు ఎంపీపీ శ్రీనివాసరావు సూచన


మాట్లాడుతున్న తహసీల్దార్ వరహాలు

రోలుగుంట: సభ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం పట్ల చొరవ చూపాలని ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. ఎంపీపీ అధ్యక్షతన శనివారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఇన్‌చార్జి ఎంపీడీవో నూకరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా తహసీల్దార్ వరహాలు, వైద్యాధికారి ధనలక్ష్మి, ఏఈలు ఉమామహేశ్వరుడు, ప్రేమానందం, పద్మనాభం, ఏపీవో సూర్యామణి, పశు వైద్యులు శాఖాపరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు, విద్యుత్ కనెక్షన్లు, మీటర్ల ఏర్పాటుపై బుచ్చింపేట ఎంపీటీసీ సత్యవతి, వడ్డిప ఎంపీటీసీ సతీష్, కొమరవోలు ఎంపీటీసీ గొర్లె రామన్ జలకల అధికారులను ప్రశ్నించారు. ప్రధానంగా భూసర్వే అమలు, సరిహద్దు రాళ్ల ఏర్పాటు, పోలింగు కేంద్రాల ఎంపిక, మౌలిక సదుపాయాల కల్పన, ఓటర్ల నమోదు, తొలగింపు చర్యలపై తహసీల్దార్‌ను బుచ్చింపేట ఎంపీటీసీ సత్యవతి, వడ్డిప సర్పంచ్ రాము కోరారు. దీనిపై ఆయన స్పందిస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే చేయిస్తామన్నారు. వైద్యాధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్య శాఖ ద్వారా పరీక్షలు, ఆరోగ్యశ్రీ సేవలు, గర్భిణులకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ నెల 5 నుంచి ప్రతి శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు.

నలుగురు జూదరుల అరెస్టు

అనకాపల్లి: స్థానిక శారదాబ్రిడ్జి సమీపంలో జూదం ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.1300 నగదును స్వాధీనం చేసుకున్నట్టు పట్టణ సీఐ దాడి మోహన్‌రావు శనివారం చెప్పారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

నేడు విశాఖ ఉమ్మడి జిల్లా పీఏసీఎస్ ఉద్యోగుల సమావేశం

అనకాపల్లి: విశాఖ ఉమ్మడి జిల్లా పీఏసీఎస్ ఉద్యోగుల అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని స్థానిక గాంధీనగరం అన్నపూర్ణ బ్యాంకు ఆవరణలో ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్టు అసోసియేషన్ కోశాధికారి ఒమ్మి ఈశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలో ఉద్యోగులు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

పోలేపల్లిలో ఘనంగా గౌరీపరమేశ్వరుల సంబరం

ఆకట్టుకున్న జిల్లా స్థాయి ఎడ్లబళ్ల పరుగు పందెం


గౌరీ పరమేశ్వరులకు పూజలు చేస్తున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: పోలేపల్లిలో గౌరీపరమేశ్వరుల పండగ శనివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. పార్టీలకతీతంగా ఏటా ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి గౌరీపరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఇటీవల కాలంలో పండగలు లేకపోవడంతో చుట్టు పక్కల బుచ్చెయ్యపేట, దిబ్బిడి, ఐయితంపూడి, కందిపూడి, నేతవానిపాలెం తదితర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో కోలాహలం నెలకొంది. ఎక్కడ చూసినా జన సందోహం కనిపించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఎడ్లబళ్ల పరుగు పందెం పలువురిని ఆకట్టుకుంది. ఈ పందెంలో విజేతలకు నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు బహుమతులు ప్రదానం చేశారు. పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ మహిళా ఎగ్జిక్యూటివ్‌లకు అభినందన

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీ మొదటి యూనిట్‌లో వార్షిక మరమ్మతుల అనంతరం విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించడం(సింక్రోనైజ్)లో విశేష కృషి చేసిన మహిళా ఎగ్జిక్యూటివ్‌లను శనివారం సింహాద్రి ప్రాజెక్టు హెడ్ సంజయ్‌కుమార్ సిన్హా ప్రత్యేకంగా అభినందించారు. వార్షిక మరమ్మతుల అనంతరం యూనిట్-1లో శుక్రవారం విద్యుదుత్పత్తిని పునరుద్ధరించిన విషయం తెలిసిందే. మహిళా ఎగ్జిక్యూటివ్‌ల ద్వారా యూనిట్‌ను (సింక్రోనైజ్) పునఃప్రారంభించడం ఎన్టీపీసీలో ఇది మొదటిసారని సిన్హా పేర్కొన్నారు. మహిళా సాధికారితలో ఇది ఓ భాగమన్నారు. కార్యక్రమంలో ఓ అండ్ ఎం జీఎం డి.పి. పాత్ర, ఆపరేషన్ జీఎం టి.ఆర్.రాజగోపాల్, జీఎం మాథ్యూ ఇకోవూరు పాల్గొన్నారు.


తుఫాన్ బాధిత రైతుకు రూ. 37 వేల నష్టపరిహారం


చెక్కు అందిస్తున్న ఎంపీపీ జయమ్మ

చీడికాడ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అని ఎంపీపీ కురచా జయమ్మ అన్నారు. తునివలసలో రైతు పాతాళం వెంకటరమణకు చెందిన ఆవు ఇటీవల మిచాంగ్ తుఫాన్‌కు మృతి చెందింది. దాంతో నష్టపరిహారం కింద రూ.37,500 మంజూరైంది. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో ఆయనకు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కురచా జయమ్మ, జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం అందజేశారు. ఎంపీడీవో జయప్రకాష్, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, యూత్ అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు, కురచా నారాయణమూర్తి, కో-ఆపరేటివ్ అధ్యక్షుడు మోసూరి సన్నిబాబు, నందారపు రమణబాబు, సర్పంచ్‌లు చుక్కా అప్పలనాయుడు, కోన అర్జున, పడాల హైమాశ్రీను, పీటీ బాబు, ఈర్లె చైతన్య పాల్గొన్నారు.

నందనందనా గోవింద


గవరపేటలో వేంకటేశ్వర స్వామికి పూజలు చేస్తున్న అర్చకుడు సుబ్రహ్మణ్యం


శ్రీకృష్ణుని అలంకరణలో ధ్యాన వేంకటేశ్వరస్వామి

కశింకోట: స్థానికంగా గల రెండు వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో స్వామిని శనివారం శ్రీకృష్ణునిగా అలంకరించారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా స్థానిక ధ్యాన వేంకటేశ్వర స్వామి, గవరపేటలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో స్వామిని విష్ణుమూర్తి దశావతారాల్లో ఒకటైన శ్రీకృష్ణునిగా అందంగా అలంకరించారు. పాశుర విన్నపం, తిరుప్పావై పారాయణం చేశారు. శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకుని, పూజలు చేశారు. ఆలయాల అర్చకులు రేజేటి రామ చరణాచార్యులు, సుబ్రహ్మణ్యంలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.